



ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 25-10-2025 | పేజీలు: 16

# ఆదిలాబాద్‌లో 5 కెరన్ విజయవంతం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, పోలీసు సిబ్బంది అధికారులు
- 1500 మందితో ఐదు కిలో మీటర్ల పరుగు పూర్తి
- అమరవీరుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని పిలుపు
- ఒకప్పటి పోలీసు ప్రాణత్యాగాల ఫలితమే ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కారణం
- పట్టణ ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు
- పరుగులో పాల్గొని, విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

4లో









# నిరుద్యోగుల ముంగిటికి ఉద్యోగ అవకాశాలు

- సింగరేణి సౌజన్యంతో నిర్వహించిన నాలుగు జాబ్ మేళాలలో 11,000 మందికి ఉద్యోగాలు
- నేడు హుజూర్ నగర్, రేపు సత్తుపల్లి ,బెల్లంపల్లి పట్టణాలలో
- రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు



2లో

# ఘనంగా మహాలక్ష్మి పూజ, విగ్రహాలప్రతిష్ఠాపన సంపూర్ణం.





**బజార్ హత్నూర్, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్ల బజార్ హత్నూర్ మండల కేంద్ర ప్రజల ఆకాంక్ష ఐన మహాలక్ష్మి మందిర నిర్మాణం, విగ్రహాల ప్రతిస్థాపన శుక్రవారం రోజు సంపూర్ణంగా నెరవేరింది. ప్రజలు, చుట్టు పక్కన గల గ్రామాల వారు పుట్టింటి బిడ్డలు, అట్టింది యారండ్లు, పురుషులు, స్వచ్ఛమైన మనస్సుతోఈ కార్యక్రమంలో గత నెల రోజులుగా మహా లక్ష్మి గుడికోసం సమయం కేటాయించి ఈ కార్యక్రమం పూర్తి చేశారు. శు క్రవారంకంటే ఒక రోజు ముందు విగ్రహాలు బాజా, భజనలు, భక్తితో శోభా యాత్ర చేశారు. గురువారం, శు క్రవారం రెండు రోజులుగా పూజారి ప్రవీణ్ పాండే అధ్వర్యంలో యజ్ఞం, తదితరులు సంప్రదాయ పద్ధతులతో, నిష్ఠతోఉపవాసం చేపట్టి పూజలు చేసి విగ్ర హాలకు ప్రాణప్రతిష్ట చేశారు. ధ్వజారోహణ, మహాలక్ష్మి మాతకు దూపం, దీపం,నైవేద్యం సమర్పణ చేసినపిదప ఈ కార్యక్రమంకుపెద్దమొత్తంలోహాజరు ఐన జనానికి అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా మందిరం కోసం పెద్ద మొత్తంగా నగదు రూపంలో విరాళాలు ఇచ్చిన దాతలకు, విగ్రహాలు ప్రతిష్ట కోసం స్థలము కేటాయించిన వారిని మందిరం వరకు డప్పు వాయిద్యాలతో ఎదురేగి, మందిరం వరకు స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా సన్మానంలు చేశారు. ఈ కార్యక్రమంలోశ్రద్ధతోపాల్గొన్న కార్యకర్తలను కూడా మందిరం ప్రాంగణం వద్దకు పిలిచి శాలువలు కప్పి అమ్మ వారి ప్రసాదం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా దీపాలా అలంకరణతో, కిటకిటలాడే భక్త జనులతో మందిరం ప్రాంగణం తేజోవంతంగా దీపావళి వెలుగులు వెదజల్లీ నట్లు మెర్సింది. మొత్తానికి ఈ కార్యక్రమం విజయ వంతం అయినందున, భక్తులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆదిలాబాద్‌లో పత్తి కొనుగోలు ప్రారంభం





**మద్దతు ధరకు రైతులు నాణ్య మైన పత్తి తీసుకురావాలి**

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా.**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూ చించారు. శుక్రవారం ఆదిలా బాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా రైతులు, అ ధి కారులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధర ను నిర్ధారించిందని, కాగా ప్రైవే ట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రి య సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూ ర్తిచేసినట్లు కలెక్టర్ వివరించా రు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇ బ్బందులు రాకుండా ప్రత్యేక చ ర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డు ల్లో తాగునీరు, విశ్రాంతి సదు పాయాలు, తూకం యంత్రా లు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి నట్లు పేర్కొన్నారు. ఈ నెల 27 వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారం భమవుతుందని తెలిపారు. ఇప్పటికే రైతు సంఘ నాయ కులు, ప్రజాప్రతినిధులతో స మావేశం నిర్వహించి వారి సూ చనలను సేకరించినట్లు తెలి పారు. రైతుల మొబైల్ నంబ ర్లను అప్‌డేట్ చేసి, ముందస్తు గా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రా రంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4,31,042 ఎకరాలు కాగా ఉ త్పత్తి 33,46,926 మెట్రిక్ ట న్నులుగా ఉందని వెల్లడించా రు. ప్రస్తుతం జిల్లాలో 33 జి న్నింగ్ మిల్స్ పనిచేస్తున్నాయ ని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కం ట్రోల్ రూమ్ ఏర్పాటు చేయ బడిందని, రైతులు ఏవైనా సం దేహాలు, సమస్యల కోసం దాని ని సంప్రదించవచ్చని సూచిం చారు. అలాగే త్వరలోనే సో యా, మొక్కజొన్న పంటల కొ నుగోలు కేంద్రాలను కూడా ఏ ర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఏడి మార్కెటింగ్ గజానన్, జి ల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాటి, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్ర శేఖర్ రెడ్డి, ఏ వో శక్తి పాత్రో, ఏఎం మార్కెటిం గ్ (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ తదితర అధికారులు పాల్గొన్నా రు.



# మాజీ సీఎం కేసీఆర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ల చిత్రపటాలకు పాలాభిషేకం.

**బజార్ హత్నూర్, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలో శుక్రవారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో గ్రామంలో నాలుగు హైమస్ లేడ్ లైట్లు ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కృత్ఞతలు తెలిపారు.

# భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 24 ,( ప్రజాజ్యోతి ):** భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.%ా% పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళికల వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్డీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తు దారుల ధృవీకరణ పత్రాలు జారీ ప్రక్రియ ను వేగ వంతం చేయాలి





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,అక్టోబర్ 24,( ప్రజా జ్యోతి):** దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా అధికారులను ఆదేశిం చారు. శు క్రవారం ఆయన ఆది లాబాద్ పట్టణ తహసీల్దార్ కా ర్యాలయాన్ని ఆకస్మికంగా తని ఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ రికార్డుల ను పరిశీలించి, దరఖాస్తులస్వీ కరణ నుండి ధృవీకరణ పత్రా ల జారీ వరకు జరుగుతున్న వి ధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్,రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహ రించాలని సూచించారు. ప్రజ ల నుంచి వచ్చే కుల,ఆదాయ, నివాస తదితర ధృవీకరణ ప త్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యత తో ప రిష్కరించాలని, ప్రతి దరఖాస్తు పై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. భూ భారతి దరఖాస్తుల నిర్వహణ లో ఖచ్చితత్వం పాటించాల్సిం దిగా, ఇన్ వర్డ్, అవుట్ వర్డ్ రి జిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించా రు. కార్యాలయంలో సమయ పాలన పాటిస్తూ, పారదర్శకత తో పని చేయాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. ఈ ప రిశీలనలో తహసీల్దార్ శ్రీనివా స్, డిప్యూటీ తహసీల్దార్, రెవె న్యూ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు మొబైల్ యా ప్ ద్వారా లబ్ధిదారులు స్వీయ నమోదు చేసుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త మ నిర్మాణ వివరాలను మొబై ల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే అవకాశం క ల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శుక్రవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపా ధి హామీ పథకం, మన బడి మన నీరు, నర్సరీలు, ఆది కర్మయోగి, మొక్కల పెంపకం తదితర అంశాలపై అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, లబ్ధిదారులు యాప్ ద్వారా ఫో టోలు అప్లోడ్ చేయడం, మా ర్కెట్ వివరాలు నమోదు చేయడం, చెల్లింపుల స్థితి తెలు సుకోవడం వంటి సదుపాయాలు పొందవచ్చని చెప్పారు. ఏ వైనా సాంకేతిక సమస్యలు ఎ దురైతే సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా వార్డ్ ఆఫీస ర్‌ను సంప్రదించాలని సూచిం చారు. ఆధార్, పేరు తదితర వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసేముందు సరిచూసు కోవాలని లబ్ధిదారులకు సూచించారు. యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఎంపీ డీవోలు, పంచాయతీ కార్యద ర్శులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.అలాగే, పీఫ్ట్, ఎస్ టి లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పంపిణీని వేగవంతం చేయడంతో పాటు గ్రైండింగ్, మార్కెట్ ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 'మన బడి-మన నీరు' కార్యక్ర మంలో ఇప్పటి వరకు 70 సోక్ పిట్‌లు, 50 రూఫ్‌టాప్ రేన్ వాటర్ హార్వెస్టింగ్ యూనిట్లు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు.




వనమహోత్సవం కార్యక్రమం కింద ఈ ఆర్థిక సంవ త్సరానికి లక్ష్యంగా పెట్టుకున్న మొక్కల నాటకం వంద శాతం పూర్తయిందని చెప్పారు. ఇప్ప టివరకు ఈత 23,400, మహువా 70,187, బాంబు1,04,583 మొక్కలు నాటడం జరిగిందని, జియో ట్యాగింగ్ 97 శాతం పూ ర్తయిందని వివరించారు. పంచాయతీ నర్సరీల్లో ప్రస్తుతం 17,27,726 మొక్కలు అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థా నంలో నిలిచిందని కలెక్టర్ వెల్ల డించారు.అనంతరం కలెక్టర్ "మన బడి%-%మన ఊరు" పోస్ట ర్‌ను అధికారులతో కలిసి ఆవి ష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా గ్రామీణ అభివృ ద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి ర మేష్, జిల్లా సంక్షేమ అధికారిణి మిల్కా, ఈడిఎం రవి, ఎంపీ డీ వోలు, హౌసింగ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

## నేడు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పర్యటన

**ఖానాపూర్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జి పటేల్ నేడు శనివారం పర్యటించాల్సిన వివరాలను తెలియజేశారు ఉదయం 11 గంటలకు ఖానాపూర్ పట్టణంలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని మధ్యాహ్నం 12 గంటలకు పెంబి మండలం కోసగుట్ట గ్రామంలో పి వి టీ జీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసి ఇళ్లకు భూమి చేస్తారన్నారు అనంతరం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 1:30 గంటలకు కడెం మండలం ధర్మాజీపేట్ లో ఇటీవల మరణించినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రొడ్డా చందు కుటుంబాన్ని పరామర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు కడెం మండలం తోటిగూడ బెల్లల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి భూమి పూజ చేస్తారని తెలిపారు





# ఇందిరమ్మ ఇండ్ల వివరాలు మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలి

- నాణ్యత, పారదర్శకతకు ప్రా ధాన్యం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో , అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వివరా లను లబ్ధిదారులు స్వయంగా మొబైల్ యాప్ ద్వారా నమో దు చేసుకునే సౌకర్యం ఉన్నం దున, దాని పై ప్రతి ఒక్కరికి అ వగాహన కల్పించాలంటూ జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారు లనూ ఆదేశించారు. లబ్ధిదారు లు యాప్ ద్వారా నిర్మాణ దశ లను, పనుల పురోగతిని తా మే నమోదు చేసుకోవడం ద్వా రా పర్యవేక్షణ సులభతరం అ వుతుందని, పారదర్శకత పెరు గుతుందని తెలిపారు. శుక్రవా రం సాయంత్రం కలెక్టరేట్ స మావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇందిర మ్మ ఇళ్లు, ఉపాధి హామీ పథ కం, మన బడి %-% మన నీరు, న ర్సరీలు, ఆది కర్మయోగి, వన మహోత్సవం తదితర అంశాల పై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పథకం అ మలులో నాణ్యత, పారదర్శక తకు ప్రాధాన్యం ఇవ్వాలని సూ చించారు. పనుల పురోగతిని తరచుగా పరిశీలిస్తూ, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందిం చాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థా.స) రాజే శ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చ బ్రా, డిఆర్ డిఓ, హౌసింగ్, ము న్సిపల్, ఇతర శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యా విధానం ఆధ్యయానికి దరఖాస్తులు

ఉపాధ్యాయులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 24( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు జిల్లాలోని ఉపాధ్యాయులను విదేశీ విద్యా విధానాలు పరిశీలించేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉపాధ్యాయుల ఎంపిక కొరకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం రాత్రి తన చాంబర్ లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా విధానాన్ని అధ్యయనం చేసి, జిల్లాలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో భోజన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావు సోదరుని కుమారుడు పెళ్లికి హాజరైన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**ఖానాపూర్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ వాస్తవ్యులు న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్ రావు సోదరుడు న్యాయవాది కీర్తిశేషులు కల్వకుంట్ల వీరసింహారావు కుమారుడు హర్షిత్ రావ్ వివాహానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హైదరాబాదులో హాజరై నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పబ్లిక్ సర్వీస్ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు ఖానాపూర్ నాయకులు సాగి లక్ష్మణరావు అనీష్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థుకి 25000/ రూపాయల చెక్కు అందజేత

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** ఉట్నూర్ మండలంలోని గిరిజన విద్యార్థి కి 25000 రూపా యల చెక్కు చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్తా అన్నారు. శుక్రవా రం ప్రాజెక్టు అధికారి ఛాంబర్ లో ఉన్నత విద్య కోర్సులలో అ త్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి ఉట్నూర్ మండ లం హస్నాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ అవినాష్ కు ప్రో త్సాహకంగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆద ర్శంగా నిలవాలని సూచించారు. ఎమ్ బి బి ఎస్ చదవు కొ రకు వారి తల్లిదండ్రుల సమక్షం లో పై చదువుల నిమిత్తం ఆర్థి క సహాయం చెక్కును గిరిజన విద్యార్థికి అందించడం జరిగిం దని తెలిపారు. విద్యార్థులు క ష్టపడి చదివి ఉన్నత లక్ష్యాల ను ఎంచుకొని పట్టుదలతో సా ధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అ ధికారులు తదితరులు పాల్గొ న్నారు.

## పి.హెచ్.డి పట్టా అందుకున్న మండల వాసి

**జన్నారం,అక్టోబర్24(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన బొంతల మధుకర్ వ్యవసాయ అంశంలో పి హెచ్ డి పట్టా సాధించారు. పంటపై వివిధ నీటిపారుదల పద్ధతులు, డ్రోన్ తో మందుల పిచికారి, కలుపు నియంత్రణ, తదితర అంశాలపై ఆయన పరిశోధన చేశారు. దీంతో శుక్రవారం యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ వి.రాములు చేతుల మీదగా బొంతల మధుకర్ పి హెచ్ డి పట్టాను అందుకున్నారు. దీంతో బొంతల మధుకర్ ను పలువురు అభినందించారు.




# తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవి రద్దు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** తెలంగాణలో జాయింట్ కలెక్ట ర్ పదవిని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల అద నపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్ మెంట్ ఆఫీసర్లుగా నియమి స్తూ శుక్రవారం ఉత్తర్వులు జా రీ చేసింది. ఈ క్రమంలో అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరి ధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్య వే క్షణలో దీనిని అమలు చేయ నుంది. ఈ మేరకు అన్ని జిల్లా ల కలెక్టర్లు, రెవెన్యూ అధికారు లు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

**ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లే పనులు ఇవే..**

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేప డతారు. వీరిని 1927 చట్టం ప్ర కారం నియమిస్తారు. వీళ్లు భూ ముల వివరాలను పరిశీలించ డం, అవకతవకలు ఉన్నవాటి పై విచారణ నిర్వహించడం, అటవీ భూములకు సంబం ధించిన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. అటవీ ప్రాం తం లోకి ప్రవేశించే అధికారం వీరికి ఉంటుంది. బి

**అదనపు కలెక్టర్ విధులు ఇవే..**

అదనపు కలెక్టర్ పదవిలో ఉ న్న అధికారులు కలెక్టర్‌కు స హాయంగా రెవెన్యూ కార్యక లాపాలు, భూముల కేటాయిం పులు, పౌరసరఫరాలు, భూ భారతి వంటి అంశాలన పర్య వేక్షిస్తారు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల స్థానిక సంస్థల అభి వృద్ధి ప్రణాళికలను చూసు కుంటారు. పరిశుభ్రత, పచ్చద నం వంటి ప్రత్యేక కార్యక్ర మా లను అమలు చేయడంతో పా టు, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారు లతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షి స్తారు. క్షేత్రస్థాయిలో సమస్య లను పరిష్కరించడానికి కృషి చేస్తారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తర్వాత వీరు ముఖ్యం గా ఉంటారు.

# ఆదిలాబాద్‌లో 5 కెరన్ విజయవంతం






**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** అక్టోబర్ 21 పోలీసు అమర వీరుల దినోత్సవ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహిం చే ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా పోలీస్ అమరవీరుల స్మారకార్థం శుక్రవారం ఉద యం స్థానిక ఇందిరా ప్రియదర్శి ని స్టేడియం నుండి ఐదు కిలో మీటర్ల పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 5కె రన్ ప రుగులు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత దాదాపు 1500 మం ది పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేశారు. 5 కె రన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెం డా ఊపి ప్రారంభించడం జరి గింది. ఈ పరుగు స్థానిక ఇంది రా ప్రియదర్శిని స్టేడియం నుం డి ప్రారంభమై పట్టణంలోని ప్ర ధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌ రస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్, నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్ గుండా కొనసాగి తిరిగి అ దే మార్గంలో ఇందిరా ప్రియద ర్శిని స్టేడియంలో పూర్తయింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రశాంత జిల్లాకు కారణం ఒకప్పటి పోలీ సు ప్రాణ త్యాగాల ఫలితమే అని, వారి జ్ఞాపకార్థం, వారి త్యాగాలను స్మరిస్తూ వారం రో జుల పాటు నిర్వహించే అమర వీరుల వారోత్సవాలలో భాగం గా పలు ప్రజాహిత కార్యక్రమా లను నిర్వహిస్తున్నట్లు అందు లో భాగంగా శు క్రవారం ఉద యం 5 కె రన్ ను ప్రారంభించి నట్లు, ఇందులో ఉత్సాహంగా పాల్గొనడానికి వచ్చిన ప్రతి ఒ క్కరికి అభినందనలు తెలియ జేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థ సంఘ వి ద్రోహశక్తులతో నిరంతరం పోరా డి అభివృద్ధికి కారణముకున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్ర స్తుతం మారుమూల ఆదివాసి గ్రామాలను సైతం నిర్భయంగా ప్రజలు సందర్శించే అవ కాశా లు ఉన్నాయని దానికి కారణం ఒకప్పుడు పోలీసులు చేసిన కృషి ఫలితమే అని గుర్తు చేశా రు. ప్రజలకు ప్రభుత్వ పథకా లు గ్రామ గ్రామాన అభివృద్ధి బాటలో, పయనం కావడానికి నిదర్శనం అని తెలిపారు. స మాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క పోలీసు పండుగలను త్యాగం చేసి ప్రజారక్షణకై విధు లు నిర్వర్తిస్తుంటారని తెలియ జేశారు. ప్రజలను మోసం చేస్తు న్న దొంగలను పట్టుకోవడానికి కేడీలను పట్టుకోవడానికి పోలీ సులు ప్రయత్నిస్తూ ప్రాణాలను సైతం విడిచిన ఘటనలను గు ర్తు చేశారు. త్వరలో జిల్లాలో హాఫ్ మారథాన్ ఏర్పాటు చే యనున్నట్లు దీనికి ప్రతి ఒక్క యువత సంసిద్ధమై హాఫ్ మా రతాను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వ యంగా ఐదు కిలోమీటర్ల పరు గును పూర్తి చేసి సిబ్బందికి యువతకు ఆదర్శంగా నిలిచా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎ స్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధ న్, హాసీబుల్ల, పట్టణ సిఐలు, ఎస్ఐలు, యువత, ముఖ్యం గా స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థి నిలు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినంద నలు తెలియజేసి కార్యక్రమా న్ని ముగించారు.



# మొక్క జొన్న, సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- రైతులు పండించిన సోయాబి న్, పంటను అమ్ము కోలేక ది గులు చెందుతున్న రైతులు
- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న
- ఇచ్చోడలో రైతుల ధర్నా రా స్తారోకో



**ఇచ్చోడ, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం వెంటనే మొక్క జొ న్న, సోయా కొనుగో లు కేంద్రా లు ఏర్పాటు చేయాలని రైతు లు డిమాండ్ చేశారు. శుక్రవా రం ఇచ్చోడ మండల కేంద్రం లోని మార్కెట్ ముందర మేన్ రోడ్ పై రాస్తారోకో చేసి రైతు లు పండించిన సోయాబిన్ వెం టనే కొనుగోలు చేయాలని రై తు సంఘాల ఆధ్వర్యంలో ధ ర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న మాట్లాడుతూ మార్కె ట్ యార్డ్ కి రైతులు తీసుకొ చ్చిన సోయాబిన్ పంటని అ తి త్వరలో కొనుగోలు చేపట్టే విధంగా కేంద్ర, ప్రభుత్వ పరిధి లో ఉన్నటువంటి నాఫెడ్, మార్కుఫెడ్ అధికారులు చొర వా చూపలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు.గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురి సిన అతి భారీ వర్షాలకు అతి తీవ్రంగా వివిధ రకాలైన పత్తి, సోయాబిన్ మొక్కజొన్న, పం టలు నష్టపోయిన పరిస్థితి ఉం దని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన ప్రతి ఒక ఎకరాకి పదివేల రూపా యలు ఇస్తానని హామీచ్చారు కాని ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క రైతుకు పంట నష్టపరి హారం ఇచ్చిన దాకలాలు కని పించడం లేదని అయన అన్నా రు. ప్రస్తుతం రైతులు పండించి న పంటలకి రెట్టింపు పెట్టుబడి పెట్టిన, పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నా రు. గత ఏడాది కంటే ఈ సంవ త్సరం సోయాబిన్ పంటను రా ష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయ లేక రైతుల ఆర్థిక బారాన్ని త ట్టుకోలేక 8 మంది రైతులు ఆ త్మహత్య చేసుకున్నారని ఆ యన అన్నారు. రైతులు పం డించిన పంట అతి త్వరలో ప్రభుత్వమే కొనుగోలు చేయా లని అన్నారు. సోయాబిన్ పం టని మద్దతు ధర 5328 రూ పాయలుంటే ఇదే పంటని ప్ర యివేట్ మార్కెట్ వ్యాపారస్తు లు ఒక క్వింటాల్ కి 4100 రూ పాయలకి కొనుగోలు చేసి రైతు లను పీడించుక తింటున్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చే శారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం రైతులు పండించిన పం టలని అతి త్వరలో కొనుగోలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో వివిధ రకాలైన పంటలను పం డించిన రైతులు కే సంజీవ్, ర వీందర్ సింగ్, రాజారెడ్డి, మా రుతి, గంగాధర్, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

# గన్ కల్చర్ ని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దిం చుతాం



**అదిలాబాద్ జిల్లా బిజెపి అ ధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్**

**హిందువులపై దాడులను అరికట్టాలి**

**ఇచ్చోడలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**ఇచ్చోడ, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గనకల్చర్ను ప్రోత్సహిస్తుందని తద్వారా హిందువులపై దాడులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం అన్నారు హైదరాబాదులో గోరక్ష పై జరిగిన కాల్పులను నిరసిస్తూ ఇచ్చోడ మండల కేంద్రంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రెండు రోజుల ముందు హైద రాబాద్ లో గో రక్షకుడు సోను ప్రశాంత్ అనే కార్యకర్త పై జరిగి న దాడికి నిరసనగా శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో స్థా నిక అంబేద్కర్ చౌరస్తా లో శాం తియుతంగా నిరసన తెలియ జేస్తూ అదిలాబాద్ జిల్లా బిజె పి అధ్యక్షులు పతంగే బ్రహ్మా నంద్ మాట్లాడుతూ తెలంగా ణలో జరుగుతున్న పరిణామా లు చాలా ఆందోళన కలిగిస్తు న్నాయన్నారు. ఎంఐఎం అజెం డాతో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభు త్వం పాలన రజాకార్ పాలన ను గుర్తు చేస్తుందని విమర్శిం చారు.రాష్ట్రంలో శాంతి భద్ర తలు పూర్తిగా క్షీణించిపోయా యని, దేశభక్తులపై దాడులు, తుపాకీ సంస్కృతి, రాజకీయ ప్రయోజనాల కోసం మత సం తుష్టీకరణ నిర్ణయాలు కాంగ్రెస్ పాలనలో సర్వ సాధారణం అ యిపోయాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత కోసం సేవ చేస్తున్న ప్రశాంత్ లాంటి గో రక్ష కులందరికీ పూర్తి మద్ద తుగా నిలుస్తామని, న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఇలా గే కొనసాగిస్తామని హెచ్చరిం చారు. గో రక్షక్ పై దాడికి జరిపి న వారిని కఠినంగా శిక్షించాల ని, రాష్ట్ర పోలీస్ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాధ కారులు, వివిధ మండల అధ్య క్షులు, ఉపాధ్యక్షులు ప్రధాన కా ర్యదర్శులు మండల నాయ కు లు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో మృతి చెందిన కోనేరు అభిమాని డోంగ్రి అరుణ్

**కుటుంబానికి నగదుతో పాటు 50 కేజీల బియ్యం పంపిణీ చేసిన కోనప్ప అభిమానులు**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని జై భీమ్ నగర్ కు చెందిన సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అభిమాని డోంగ్రి అరుణ్ గత వారం అనారోగ్యంతో మృతి చెందారు.నిరుపేద కుటుంబ యజమాని అనారోగ్యంతో మృతి చెందడం వల్ల వారి కుటుంబం రోడ్డున పడ్డది భార్య ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు మరణించడంతో వారి కుటుంబ పోషణ భారంగా మారింది.మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వీరఅభి మాని డోంగ్రి అరుణ్ మరణించ డంతో తోటి కోనేరు కోనప్ప అభి మానులు కలిసి మృతి చెందిన డోంగ్రి అరుణ్ కుటుంబానికి ఈరోజు 18,120/వేల నూట ఇరవై రూపాయల నగదుతో పాటు 50 కేజీల బియ్యం బస్తా పంపిణీ చేశారు. అనంతరం సిర్పూర్(టి) కోనేరు కోనేప్ప అభిమానులు మాట్లాడుతూ! మా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వీరాభిమాని లేనిలోటు ను జీర్ణించుకోలేమని అన్నారు. వారి కుటుంబాన్ని ప్రగాఢ సాను భూతి తెలిపారు.తోటి కోనప్ప వీరభవానిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన డోంగ్రి అరుణ్ కుటుంబాన్ని అండగా, తోడుగా ధైర్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ వలలో చిక్కుకోవద్దు - ఎస్ఐ రాజశేఖర్.



**మందమర్రి , అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** మందమర్రి పార్ట్ టైమ్ ఉద్యోగాలు, ఆన్ లైన్ టాస్కులు పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్సై రాజశేఖర్ అన్నారు. గూగుల్ రివ్యూ మేనేజ్మెంట్ సంస్థలో ఉద్యోగం పేరుతో వచ్చిన వాట్సాప్ సందేశానికి స్పందించిన యువకుడు 48,500 రూపాయలు మోసపోయిన ఘటన పట్టణంలో జరిగిందని అన్నారు. సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్కులు, 5-స్టార్ రేటింగ్ ఇవ్వడం పూర్తి చేయించి, బాధితుడికి మొదట 200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా ఇచ్చారని అన్నారు. ఆ తరువాత ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి ఇది చివరి ఆర్డర్ అని చెప్పి బాధితుడిని పలు దఫాలుగా వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేశారని మోసపోయిన బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మోసపూరిత వలలో ఎవరూ చిక్కుకోకుండా ఉండేందుకు, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్ లైన్ పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మవద్దని పోలీస్ శాఖ సూచిస్తోందని. బ్యాంక్ వివరాలు, ఓ.టీ.పీ, ఏ.టీ.ఎం పిన్ నెంబర్, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్ లో గానీ, మెసేజ్ ల ద్వారా గానీ ఎవరికీ చెప్పకూడదు అని అన్నారు.

## తలండి శ్రావణి హత్య %-% మానవత్వాన్ని సిగ్గుపడే కులోన్మాద దారుణం....



చింతలమానేపల్లి:అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మనసు కలచివేసే సంఘటన జరిగిందని కొలవార్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు మేరీపల్లిబ్రహ్మయ్య అన్నారు. వారు మాట్లాడుతూ దహేగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన ఆదివాసీ కోయ తెగ యువతి తలండి శ్రావణి (9 నెలల గర్భిణి)ని అదే గ్రామానికి చెందిన శివార్ల సత్తయ్య అనే వ్యక్తి గొడ్డలితో దారుణంగా హత్య చేసిన ఘటన రాష్ట్రాన్ని కదిలించింది. తన కుమారుడు శేఖర్, శ్రావణిని ప్రేమించి పరస్పర సమ్మతితో వివాహం చేసుకున్నాడు. కానీ కులాంతర వివాహం అని చెప్పి కుటుంబ పెద్దలు ఆ వివాహాన్ని అంగీకరించలేదు.దీంతో కోపోద్రిక్తుడైన మామ సత్తయ్య ు తన కోడలిని, అది కూడా గర్భిణి అయిన స్త్రీని, నరికి చంపిన అఘాయిత్యం చోటుచేసుకుంది.

**ప్రధాన డిమాండ్లు:-**

1. నిందితుడు శివార్ల సత్తయ్య మరియు అతని కుట్రలో ఉన్న కుటుంబ సభ్యులను తక్షణం అరెస్టు చేయాలి.
2. బాధిత కుటుంబానికి ?25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. 3. కులాంతర వివాహాల రక్షణ కోసం ఇంటర్‌కాస్ట్ ప్రొటెక్షన్ బోర్డు" ఏర్పాటు చేయాలి
4. ఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి. లి
5. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితుడికి ఉరి శిక్ష విధించాలి

-తలండి శ్రావణి హత్య మన సమాజానికి ఒక పెద్ద దెబ్బ. ఇది కేవలం హత్య కాదు ు మహిళా గౌరవాన్ని, మానవత్వాన్ని తాకిన ఘోరం.

కులాంతర వివాహాల పేరుతో మహిళలను హింసించే వారిపై కఠిన చట్టం ఉండాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు.




లక్షెట్టిపేట అక్టోబర్ 24(ప్రజాజ్యోతి) మండలం లోని దౌడపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ డి. అపర్ణ రెడ్డి మాట్లాడుతూ... ఆర్థిక సమగ్రత, డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత, మరియు గ్రామీణ ప్రజలలో ఆర్థిక స్వావలంబన పెంపుకు ఈ సదస్సు ప్రత్యేకంగా నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంలోని పలు ప్రజా ప్రయోజన పథకాలు ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన (పి ఎం జె డి వై ) బ్యాంక్ ఖాతాలు తెరవడం, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పి ఎం జె జె బి వై ), ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన (పి ఎం ఎస్ బి వై ), మరియు అటల్ పెన్షన్ యోజన (ఎ పి వై ) వంటి పథకాల గురించి సమగ్ర వివరాలు ఇవ్వబడ్డాయని ఆమె అన్నారు. అలాగే (కే వై సీ )పూర్తి చేయని సేవింగ్స్ ఖాతాలను తక్షణమే అప్‌డేట్ చేయాలని ప్రజలకు సూచనలు అందించారు. ఈ అవగాహన సదస్సులో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ సేవలు, మరియు భద్రతా ప్రమాణాలపై వివరంగా ప్రజలతో చర్చించారు .ఈ కార్యక్రమంలో ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (పి ఎం జె జె బి వై )లబ్ధిదారులలో ఒకరైన తోగటి తిరుమల కుటుంబానికి రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయల) చెక్కు ను యూనియన్ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ డి. అపర్ణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతకు నూతన దిశ ఇవ్వడం, ప్రభుత్వ పథకాల లబ్ధి అందరికీ చేరేలా చేయడం ప్రధాన ఉద్దేశ్యమని యూనియన్ బ్యాంక్ దౌడపల్లి శాఖ మేనేజర్ బిశ్వనాధ్ భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్ యూత్ ఆధ్వర్యం లో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ పంపిణీ

సిర్పూర్ (టి) అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని చదువుతో పాటు క్రీడల్లో రాణించి పుట్టి పెరిగిన ఊరిని,గురువులకు,కన్న తల్లితండ్రులకు మంచి పేరును తీసుకువచ్చి ఆదర్శంగా నిలవా లని శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గుర్లే శ్రీనివాస్ అన్నారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామంలో శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో క్రీడాకారులకు యువకులకు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ! క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయ ని అన్నారు. క్రీడల వల్ల యువత శారీరకంగా మానసికంగా దృఢం గా, తయారవుతారని తెలిపారు. యువతను నియోజకవర్గానికి ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా గత 13 సంవత్సరాల నుండి శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడపోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు క్రీడ సామాగ్రిని అందిస్తూ ప్రోత్సహి స్తున్నమని తెలిపారు.ఈ కార్య క్రమంలో డబ్బా గ్రామపంచా యతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, యువనాయకులు డోంగ్రి సంతోష్, దుర్గం రవి, గ్రామ పెద్దలు లక్ష్మణ్ గౌడ్,పెసరీ శంకర్,ధోని లింగయ్య, నందెవు మాధవ్, సంతోష్, పురం సుధాకర్,ఎస్ఆర్ఎస్ యూత్ సభ్యులు కావుడే సాయి కిరణ్, గుర్లే విలాస్,బాన్లే విజయ్,క్రీడా కారులు,యువకులు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాలలో తగ్గిన గోదావరి నీటిమట్టం

మంచిర్యాల, 24,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల పట్టణంలోని గోదావరి లో రోజు రోజుకు నీటిమట్టం తగ్గిపోతున్నది. మొన్నటి భారీ వర్షాలకు దాదాపుగా ఒడ్డు దాటి పట్టణంలోకి ప్రవేశించిన నీరు రసం గోదావరి మధ్యలో ఒక పాయగా అదే విధంగా మంచాల గోదావరి అవతలి వైపు అనగా అంతర్గామ వైపు ఇంకోపాయగా పాడుతున్నది. మంచిర్యాల గోదావరిలో పుణ్య స్థానాలు ఆచరించడానికి ప్రతిరోజు భక్తులు పట్టణంలోని వారే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వస్తుంటారు. ప్రస్తుతం రోజురోజుకు తగ్గుతున్న గోదావరి నీటిమట్టంతో రానున్న మహాశివరాత్రి అదేవిధంగా సమ్మక్క జాతరలకు వచ్చే భక్తులకు అసలు ఈ గోదావరిలో నీరు ఉంటుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సుందిళ్ళ తదితర వాటి గేట్లు ఎత్తి ఉంచడంతో నీరు కిందికి పాడుతూ సముద్రంలో కలుస్తున్నది. అదేవిధంగా ఒకటి కూడా ఎండలు ఎక్కువ ఉండడంతో నీరు ఆవిరి అవుతున్నది. ఈ రెండు ముఖ్య కారణాలతో రానున్న రోజుల్లో గోదావరిలో నీటి నిలువ పరిస్థితి ఏంటి అనేది సంబంధిత అధికారులు లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. మరి ఈ మంచిర్యాలలో గోదావరి లో నిల్వ ఉండడానికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి

## మానసిక వేదనతో కన్నబిడ్డతో సహా తల్లి బావిలో దూకి ఆత్మహత్య





జన్నారం,అక్టోబర్24(ప్రజాజ్యోతి): మానసిక వేదనతో కన్న బిడ్డతో సహా తల్లి బావిలో దూకి ఆత్మహత్యకు పురికొల్పింది. ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన చెటుపల్లి శ్రవణ్ , జగిత్యాల జిల్లా సారంగపూర్ కు చెందిన స్పందన (24)తో నాలుగేళ్ల క్రితం వివాహం అయింది. వారికి ఇద్దరు కూతుర్లు సంతానం. చిన్న కూతురు జన్మించిన నుండి ఇద్దరు ఆడపిల్లలే పుట్టారని మానసికంగా కుంగిపోయింది. ఈ క్రమంలో పలుమార్లు తాను చనిపోతానని చెప్పేది. గత ఆరు నెలలుగా ఎప్పుడు మానసికంగా ఆలోచించేది. శు క్రవారం ఉదయం 11 గంటల సమయంలో చిన్న కూతురు వేద్శ్రీ కి(9 నెలలు) అన్నం తినిపించుకుంటూ ఉంది. పాపతో పాటుగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లి దూకింది. గంట పాటుగా స్పందన కనిపించకపోయే సరికి పరిసరాలు వెదికారు. అనుమానంతో బావిలో చూడగా మృత దేహమై కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై అనూష సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.మృతురాలి తల్లి భూదారపు ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## హాకీలో విజేతగా నిలిచిన కే.కే గ్రూప్.

**మందమర్రి , అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** మందమర్రి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61 వ వార్షిక క్రీడాల్లో భాగంగా ఔట్ డోర్ హాకీ ఈవెంట్ స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి సీనియర్ పి.ఓ కార్తీక్, ఏ.ఐ.టి.యు.సి జాయింట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీను, కే.కే5 గని పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతు సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డి ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్నా క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. ఈవెంట్ లో కే.కే-గ్రూప్ విన్నర్ గా, కాసిపేట అండ్ శాంతిఖని గ్రూప్ రన్నెర్స్ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎం.కార్తీక్ సీనియర్ పి.ఓ, జి యం ఆఫీస్ క్రీడల గౌరవ కార్యదర్శి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ , శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి బ్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.



# నిరుద్యోగుల ముంగిటికి ఉద్యోగ అవకాశాలు

**మంచిర్యాల 24, అక్టోబర్ ( ప్రజా జ్యోతి):** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా మెగా జాబ్ మేళాల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తోంది. ఇప్పటివరకు మధిర, వైరా, గోదావరిఖని, భూపాలపల్లి పట్టణాలలో సింగరేణి సౌజన్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాలలో 11 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడం విశేషం. ఇదే ఒరవడిలో శనివారం 25 న సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లోను, ఆదివారం 26 న ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సింగరేణి సౌజన్యంతో మెగా జాబ్ మేళాలు నిర్వహించనున్నారు. వీటి నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు . జాబ్ మేళా నిర్వహిస్తున్న పట్టణంలోనూ సమీపంలోని గ్రామాల్లోనూ విస్తృత ప్రచారం జరుపుతున్నారు. పోస్టర్లు, మైకుల ద్వారా ప్రచారం కల్పిస్తున్నారు. వాట్సప్ గ్రూపుల్లో కూడా ఈ సమాచారం చేరవేస్తున్నారు. జాబ్ మేళాకు వచ్చేవారు పేరు నమోదు చేసుకోవడం కోసం ఒక క్యూఆర్ కోడ్ ను కూడా రూపొందించి పోస్టర్లలో, వాట్సాప్ గ్రూపుల్లో పొందుపరుస్తున్నారు. ఇది నిరుద్యోగులకు ఎంతో సౌకర్యంగా ఉంది. ఇప్పటికే వేలాది మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కాగా హైదరాబాద్ లోని పలు ప్రైవేటు కంపెనీల ను సంప్రదించి వారికి కావలసిన మానవ వనరుల వివరాలను తెలుసుకొని ఈ జాబ్ మేళాకు రావలసిందిగా ఆహ్వానిస్తు న్నారు. సుమారు 200 కంపెనీలను సంప్రదించి జాబ్ మేళాలో వారి స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇంటర్వ్యూలు జరుపుకునేందుకు సౌకర్యాలను కల్పిస్తున్నారు. 7 వ తరగతి మొదలు డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అలాగే డిప్లమా, ఇంజనీరింగ్ వంటి విద్యను అభ్యసించిన వారికి కూడా తగిన ఉద్యోగం కల్పించడానికి ఈ జాబ్ మేళాలోఅవకాశం కల్పిస్తున్నారు. ఖఇప్పటివరకు నిర్వహించిన నాలుగు జాబ్ మేళా కార్యక్రమాలలో ప్రతీసారి 80 నుంచి 100 ప్రైవేట్ కంపెనీల వారు హాజరయ్యారు. ఈ కంపెనీలు తమ తమ కంపెనీలో గల ఉద్యోగ అవకాశాలను ప్రాంగణంలో ప్రకటిస్తున్నారు. ఈ ఉద్యోగాలకు తగిన అర్హతలు , ఆసక్తి గల అభ్యర్థులు స్టాల్స్ కి వెళ్లి దరఖాస్తు చేసుకొని అప్పటికప్పుడు నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు కూడా అందుకుంటున్నారు. దరఖాస్తు చేసిన గంటలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం పట్ల నిరుద్యోగులు తమ సంతోషం ప్రకటిస్తున్నారు. ఇచ్చేది ప్రైవేటు ఉద్యోగమే అయినప్పటికీ ఇదే అవకాశం కోసం తాము గతంలో హైదరాబాద్ వెళ్లి అనేక ప్రైవేటు కంపెనీల చుట్టూ తిరుగుతూ, ఏదైనా ఉద్యోగం ఇవ్వండి అటూ ప్రాధేయ పడుతూ ఉండాల్సి వచ్చేదని, వ్యయ ప్రయాసలకు. గురికావాల్సి వస్తుండేదని చెప్తున్నారు. ఈ పరిస్థితికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం సూచనతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మరియు ఇతర శాఖల నిర్వహణలో సింగరేణి సౌజన్యంతో తమ గ్రామాల వద్దనే జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించటం తమకు ఎంతో సౌకర్యంగా ఉందని, పైసా ఖర్చు లేకుండా ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతున్నామని నిరుద్యోగులు తమ ఆనందం ప్రకటిస్తున్నారు. జాబ్ మేళాకు హాజరుతున్న వారికి అనేక సౌకర్యాలను సింగరేణి సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటితో పాటు, లంచ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. మధిరలో ఏప్రిల్ 21న నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 5 వేల మంది అభ్యర్థులు పాల్గొనగా వీరిలో 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి, భూపాలపల్లిలో ఏప్రిల్ 27 న జరిగిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2 వేల మందికి ఉద్యోగాలు లభించాయి. గోదావరిఖనిలో మే 18న నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 5,100 పాల్గొనగా వీరిలో 3,029 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ వరుసలో వైరాలో మే 24న నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 12 వేల మందికి పైగా నిరుద్యోగ యువత పాల్గొన్నారు. వీరిలో 4,041 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణలో చాలా చురుకుగా వ్యవహరిస్తున్నారు. సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా జాబ్ మేళా కార్యక్రమాలకు సహకారం అందించాలని ఆయన సూచించారు. సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువత కోసమే కాకుండా ఇతరుల కోసం కూడా మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని, నిరుద్యోగుల విద్యార్హతలకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సహకరిస్తున్నామని సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. సింగరేణి ప్రాంతంలో దాదాపు అన్ని ఏరియాలలో కూడా ఈ జాబ్ మేళాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మొత్తం మీద ఈ జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ తెలంగాణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఒక వరంగా మారిందని చెప్పవచ్చు.

## ఎస్ఆర్ఎస్ యూత్ ఆధ్వర్యం లో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ పంపిణీ

**సిర్పూర్ (టి) అక్టోబర్ 24, ప్రజా జ్యోతి::** యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని చదువుతో పాటు క్రీడల్లో రాణించి పుట్టి పెరిగిన ఊరిని,గురువులకు,కన్న తల్లితండ్రులకు మంచి పేరును తీసుకువచ్చి ఆదర్శంగా నిలవా లని శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సోసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గుర్లే శ్రీనివాస్ అన్నారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామంలో శివరామసాయి యూత్ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యం లో క్రీడాకారులకు యువకులకు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ వాలిబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మాట్లాడుతూ! క్రీడలు మానసీక ఉల్లాసాన్ని పెంపోందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయ ని అన్నారు. క్రీడల వల్ల యువత శారీరకంగా మానసీకంగా ధృడం గా, తయారవుతారని తెలిపారు. యువతను నియోజకవర్గానికి ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా గత 13 సంవత్సరాల నుండి శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో క్రీడపోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు క్రీడ సామాగ్రిని అందిస్తూ ప్రోత్సహి స్తున్నమని తెలిపారు.ఈ కార్య క్రమంలో డబ్బా గ్రామపంచా యతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, యువనాయకులు డోంగ్రి సంతోష్, దుర్గం రవి, గ్రామ పెద్దలు లక్ష్మణ్ గౌడ్,పెసరీ శంకర్,ధోని లింగయ్య, నందెవు మాధవ్, సంతోష్, పురం సుధాకర్,ఎస్ఆర్ఎస్ యూత్ సభ్యులు కావుడే సాయి కిరణ్, గుర్లే విలాస్,బాన్లే విజయ్,క్రీడా కారులు,యువకులు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

